క్లుప్తంగా

ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ప్రారంభం



బాన్సువాడ : బాన్సువాడలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ భార్గవ సుధీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించుకోవాలన్నారు. ఇప్పటికే జిల్లాలో కెనరా బ్యాంకు ద్వారా మూడు ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలను ఏర్పాటు చేశారని, ప్రస్తుతం మరో మూడు కేంద్రాలను స్పాన్సర్ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ కెనరా బ్యాంకు మేనేజర్ శివకుమార్, యూనియన్ బ్యాంకు మేనేజర్ చంద్రకాంత్, ఎస్‌బీఐ మేనేజర్ శ్రీకాంత్, రాజు, ప్రాజెక్టు మేనేజర్ అశోక్‌కుమార్, డైరెక్టర్ అంజనేయులు తదితరులు ఉన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం



ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వర్తించి, బదిలీపై వెళ్తున్న జగ్జీవన్‌ను పాలకవర్గం సభ్యులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఎల్లారెడ్డిలో రెండున్నరేళ్లుగా విధులను నిర్వర్తించి నారాయణ్‌ఖేడ్‌కు బదిలీపై వెళ్లారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ సత్యనారాయణ, వైస్ చైర్మెన్ సుజాత, కౌన్సిలర్లు శ్రీకాంత్, నీలకంఠం, సాయిలు తదితరులున్నారు.

హెచ్‌ఐవీపై అవగాహన ఉండాలి



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : ప్రజలు హెచ్‌ఐవీపై అవగాహన కలిగి ఉండాలని మండల కళాబృందం సభ్యులు పేర్కొన్నారు. తాడ్వాయి మండల కేంద్రంలో బుధవారం జిల్లా ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమంలో భాగంలో కళాకారులు కళాప్రదర్శనతో హెచ్‌ఐవీపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం హెచ్‌ఐవీ వచ్చిన వారిని అన్నివిధాలా ఆదుకుంటుందన్నారు.

ఆర్టీసీ కార్మికులకు అవార్డులు



బాన్సువాడ : రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా బుధవారం బాన్సువాడ ఆర్టీసీ బస్ డిపోలో కార్మికులకు ప్రగతి రథ చక్రాల అవార్డులను సీఐ కృష్ణ ప్రదానం చేశారు. ఉత్తమ డ్రైవర్లుగా ఎస్‌కేఎం అలీ, లోక్‌పతి, రవీందర్, ఉత్తమ కండక్టర్లుగా మధు, సుధాకర్, ఉత్తమ మెకానిక్‌లుగా శేఖర్‌రెడ్డి, దుర్గయ్యకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం సరితదేవి, ఆర్టీసీ సీఐ బస్సీలాల్, సిబ్బంది కిష్టయ్య, ఆగయ్య, బసంత్ తదితరులు ఉన్నారు.

గ్రామీణులకు వైద్యసేవలందాలి



భిక్కనూరు : వైద్యవిద్యను అభ్యసించిన వారు గ్రామీణ ప్రాంతాల్లో సేవ చేయాలని భిక్కనూరు ఎంపీపీ గాలిరెడ్డి అన్నారు. బుధవారం భిక్కనూరు మండల కేంద్రంలో ఆయన సుగమ్య మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని ప్రారంభించారు. డాక్టర్ స్రవంతి పల్లెవాసులకు సేవలందించేందుకు ఆస్పత్రి నెలకొల్పడం అభినందనీయన్నారు. వైద్యురాలు స్రవంతి మాట్లాడుతూ పేదలకు సేవ చేసేందుకు ఆస్పత్రి ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి, భిక్కనూరు మాజీ సర్పంచ్ తున్కి వేణు, నేతలు ఇంద్రకరన్‌రెడ్డి చంద్రకాంత్‌రెడ్డి,సుదర్శన్, రాజమౌళి, మహేందర్‌రెడ్డి, అంకం రాజు,బీంరెడ్డి, దయాకర్‌రెడ్డి, పాల రాంచంద్రం తదితరులున్నారు.

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



పిట్లం(జుక్కల్) : వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఏఎస్సై లింబాద్రి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో పిట్లం–బాన్సువాడ రహదారిపై డ్రంక్ అండ్ డ్రైవ్, వాహనాల తనిఖీ నిర్వహించారు. సిబ్బంది మహేందర్, సాయగౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



కామారెడ్డిలోని శారదామాత ఆలయంలో చిన్నారుల ప్రార్థన



కామారెడ్డిలోని శిశుమందిర్‌లో అక్షరాభ్యాసం



భిక్కనూరులో సరస్వతి దేవి చిత్రపటానికి పూజలు



మహమ్మద్ నగర్‌లో సరస్వతి విగ్రహానికి పూజలు



ఎల్లారెడ్డిలోని అన్నాసాగర్‌లో అన్నప్రాసన

ఘనంగా వసంత పంచమి



చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న స్వామీజీ

వసంత పంచమి సందర్భంగా బుధవారం పాఠశాలల్లో విద్యార్థులు సరస్వతి దేవి విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల్లో పూజారులు చిన్నారులతో అక్షరాభ్యాసాలు చేయించారు. సరస్వతి దేవి ఆలయాల్లో సామూహిక కుంకుమార్చనలు జరిగాయి. – సాక్షి, నెట్‌వర్క్



జప్తిజాన్కంపల్లి పాఠశాలలో విద్యార్థుల పూజలు



బీర్కూర్‌లో సరస్వతి విగ్రహానికి పూజలు చేస్తున్న విద్యార్థులు



తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్‌లో పూజలు



ఇల్చిపూర్‌లోని సరస్వతి ఆలయంలో..



లింగారెడ్డిపేట పాఠశాలలో..





కామారెడ్డి పట్టణంలోని ఆర్కిడ్స్ పాఠశాలలో అక్షరాభ్యాసం, లింగంపేట మండలంలో..

గదులను సద్వినియోగం చేసుకోవాలి

మాచారెడ్డి : వీర హన్మాన్ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో వేలం పాటలో గదులను దక్కించుకున్న భక్తులు ఉపాధి పొందుతూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని దేవాదాయ ఉమ్మడి నిజామాబాద్ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ సూచించారు. బుధవారం నిర్వహించిన వేలం పాటలో గదులను దక్కించుకున్న 9 మందికి ఆ గదులకు సంబంధించిన తాళాలను అందజేశారు. కిరాయి దారులు నెంబర్ 1 నుంచి 10 గదులకు గాను రూ.3,500, 11వ గది నుంచి నుంచి 20వ గది వరకు రూ. 3,000 అద్దె నిర్ణయించారు. మిగిలిన గదులకు ఈనెల 20వ తేదీ వరకు అవకాశం ఉన్నట్లు ఆమె వెల్లడించారు. ఎవరైనా ఆసక్తి ఉన్నవారు దేవాలయంలో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ఈవో ప్రభు, సిబ్బంది లక్ష్మణ్ పోలీస్, రెవెన్యూ అధికారులు ఉన్నారు.



గదుల తాళాలను అందజేస్తున్న కమిషనర్

ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటాం

లింగంపేట(ఎల్లారెడ్డి): మండల కేంద్రం సమీపంలోని కామారెడ్డి ఎల్లారెడ్డి కేకేవై ప్రధాన రోడ్డు నల్లమడుగు చౌరస్తా వద్ద తరుచూ ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాన్ని ఎల్లారెడ్డి సీఐ రవీందర్‌నాయక్, ఆర్‌అండ్‌బీ ఏఈ రవితేజతో పాటు కలిసి బుధవారం పరిశీలించారు. వాహన చోదకులు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలకు పాటించాలన్నారు. ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటామన్నారు. స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయిస్తామన్నారు. ఎస్సై చైతన్యకుమార్‌రెడ్డి, ఎంపీపీ గరీబున్నిసాబేగం, పతియోద్దిన్ తదితరులు ఉన్నారు.



స్థలాన్ని పరిశీలించిన సీఐ రవీందర్‌నాయక్

యోగా పోటీల్లో ఏఎస్సై ప్రతిభ

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : ఈనెల 08వ తేది నుండి 14వ తేదీ వరకు గోవాలో నిర్వహించిన ఆరవ జాతీయస్థాయి మాస్టర్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ యోగా పోటీలలో నాగిరెడ్డిపేట ఏఎస్సై ఉమేష్ ఉత్తమప్రతిభ చూపి తెలంగాణతో పాటు కామారెడ్డి జిల్లాకు చక్కని గుర్తింపును తీసుకువచ్చారు. జాతీయస్థాయి యోగాపోటీలలో తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొన్న ఏఎస్సై ఉమేష్ ఉత్తమప్రతిభ చూపి మూడవస్థానంలో నిలిచి బ్రౌంజ్‌మెడల్‌ను సాధించారు. ఈ మేరకు ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ రవీంద్రనాయక్‌తోపాటు ఎస్సై రాజు ఏఎస్సై ఉమేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు.



కాంస్యపతకాన్ని సాధించిన ఏఎస్సై ఉమేశ్

నస్రుల్లాబాద్ తహసీల్దార్‌గా ప్రవీణ్‌కుమార్



నస్రుల్లాబాద్(బాన్సువాడ) : నస్రుల్లాబాద్ నూతన తహసీల్దార్‌గా బుధవారం ప్రవీణ్‌కుమార్ బాధ్యతలను స్వీకరించారు. మండలంలో ఇసుక, మొరం అక్రమ రవాణాను అరికడితే బాగుంటుందని స్థానికులు పేర్కొంటున్నారు.

తాడ్వాయి తహసీల్దార్‌గా రహీమొద్దీన్

తాడ్వాయి(ఎల్లారెడ్డి : తాడ్వాయి తహసీల్దార్‌గా రహీమొద్దీన్ బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. గతంలో తహసీల్దార్‌గా పనిచేసిన సునీత నిజామాబాద్‌లోని కోటగిరి తహసీల్దార్‌గా బదిలీపై వెళ్లారు.

సెల్‌ఫోన్ల అప్పగింత

భిక్కనూరు : వారం రోజుల క్రితం భిక్కనూరు అంగడిలో సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు బుధవారం భిక్కనూరు ఎస్సై సాయికుమార్ ఆరుగురికి సెల్‌ఫోన్లను అప్పజెప్పారు. సీఈఐఆర్ అప్లికేషన్‌తో వాటిని స్వాధీనం చేసుకున్నామని వివరించారు.

‘గృహజ్యోతి’కి నేటితో ముగియనున్న గడువు



బీబీపేటలో వివరాలు సేకరిస్తున్న ట్రాన్స్‌కో ఏడీఈ కిరణ్ చైతన్య

బీబీపేట: గృహజ్యోతి పథకం కోసం లబ్ధిదారులు వివరాలు సమర్పించాలని ఏడీఈ కిరణ్ చైతన్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని లబ్ధిదారుల నుండి వివరాలను సేకరించారు. మండలంలో 6,335 మంది లబ్ధిదారులు ఉండగా 3,526 మంది వివరాలు అందించారని మిగిలినవారు ఇవ్వాల్సి ఉందన్నారు. నేడు చివరి తేదీ ఉన్నందున విద్యుత్ సిబ్బందికి వివరాలు తప్పకుండా అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది ఉన్నారు.

సమాచారం..

నేడు సేవాలాల్ జయంతి

నిజాంసాగర్(జుక్కల్): మహమ్మద్‌నగర్‌లోని తున్కిపల్లి తండాలో గురువారం సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతికి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు హాజరు అవుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ జిల్లా ఉపాధ్యక్షులు లోక్యానాయక్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ సంఘం నాయకులు గోపిసింగ్, పాండు, దూప్‌సింగ్,శివ్లా నాయక్, రాజు తదితరులు ఉన్నారు.

రేపు కామారెడ్డిలో ‘ఖురాన్ జల్సా’



కామారెడ్డి అర్బన్ : ఖురాన్ విశిష్టతపై ఈనెల 16న శుక్రవారం రాత్రి 8గంటల నుంచి కామారెడ్డి ఎంఆర్ కాలనీ నూర్ మసీద్‌లో ‘ఖత్మే నబువత్’ ఆధ్వర్యంలో భారీ జల్సా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఖత్మే నబువత్ ముస్లిం ప్రతినిధులు షారుఖ్,అజ్మత్,ఆమేర్,మౌలానాలు బుధవారం నిర్వహించిన సమావేశంలో వెల్లడించారు. మెదక్, నిజామాబాద్, కామారెడ్డి, కరీంనగర్ జిల్లాలోని మౌలానాలు హాజరు అవుతారని వివరించారు.

ఎంపీడీవోల బాధ్యతల స్వీకరణ



గాంధారి ఎంపీడీవో రాజేశ్వర్‌ను సన్మానిస్తున్న సిబ్బంది



బాన్సువాడ ఎంపీడీవో బషీరుద్దీన్‌కు సన్మానం



భిక్కనూరు ఎంపీడీవో సంతోష్‌రెడ్డిని సన్మానిస్తున్న సిబ్బంది

నియోజకవర్గాల్లో బుధవారం ఎంపీడీవోలు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది వారిని సన్మానించారు.



కమలాకర్ ఎంపీడీవో, పిట్లం



రాజేశం ఎంపీడీవో రాజంపేట



గంగాధర్, జుక్కల్ ఇన్‌చార్జి ఎంపీడీవో



భారతి బీర్కూర్ ఎంపీడీవో



నస్రుల్లాబాద్ ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరిస్తున్న లీలావతి



కామారెడ్డి ఎంపీడీవోగా నాగవర్ధన్‌తో కార్యాలయ సిబ్బంది

ఘనంగా వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం

దోమకొండ : మండలంలోని సంఘమేశ్వర్ గ్రామ వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. గోదాదేవి పద్మావతి సమేత కల్యాణ వెంకటేశ్వర స్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. అన్నదానం చేశారు.

ఎల్లారెడ్డిలో అయ్యప్ప ఆలయం..

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో బుధవారం అయ్యప్ప ఆలయ 8వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, ఆలయ అధ్యక్షుడు శ్రీకాంత్, కార్యదర్శి రాజేందర్‌నాథ్, కృష్ణారెడ్డి తదితరులున్నారు.

సాయిబాబా ఆలయం..

ఎల్లారెడ్డి : మండలంలోని సాయిబాబా ఆలయం 20వ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. అభిషేకాలు, అన్నదానం చేశారు. ఆలయ నిర్వాహకులు ముత్యపు వీరేశ లింగం, జనార్ధన్‌గౌడ్ తదితరులున్నారు.

రేపు అయ్యప్ప ఆలయ వార్షికోత్సవం

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి అయ్యప్పస్వామి ఆలయం 34వ వార్షికమహోత్సం ఈనెల 16న శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు అయ్యప్పసేవా

ఆధ్యాత్మికం

సంఘం, అన్నప్రసాద సేవా సమితి, అన్నదాన సేవా సమితిలు సంయుక్తంగా తెలిపాయి. భక్తులు విజయవంతం చేయాలని గురుస్వాములు పంపరి లక్ష్మణ్, గొనే శ్రీనివాస్‌లు విజ్ఞప్తి చేశారు.

దేవునిపల్లి శివాలయంలో ప్రత్యేక పూజలు

కామారెడ్డి రూరల్ : కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి శివాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు శ్రీనివాస్‌రావు అభిషేకాలు యజ్ఞం చేశారు. భిక్ష ఏర్పాటు చేశారు. శివభిక్ష కమిటీ అధ్యక్షుడు నిట్టు నారాయణ రావు, లద్దూరి లక్ష్మీపతియాదవ్ తదితరులున్నారు.

రామనామ జపంతో మానసిక ప్రశాంతత

భిక్కనూరు : రామనామాన్ని జపించడం వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుందని శ్రీరామనామ జప లిఖిత గురువు శ్రీకృష్ణానంద స్వామి అన్నారు. బుధవారం భిక్కనూరు మండలంలోని జంగంపల్లి బ్రహ్మజ్ఞానాశ్రమంలో నిర్వహించిన శ్రీ మురళీకృష్ణ ఆలయం 19 వార్షికోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఆశ్రమ ట్రస్టు అధ్యక్షుడు రంగు హన్మాగౌడ్, ప్రధాన కార్యదర్శి గంగుల జనార్దన్‌గౌడ్, కోశాధికారి, బోనగరి శివకుమార్, ప్ర తినిధులు గువ్వ బుచ్చయ్య, హరీష్‌కుమార్ గో యంక, మాజీ సర్పంచ్ నర్సింలు యాదవ్ తదితరులున్నారు.

అంబరీశ్వర ఆలయం వద్ద పనులు ప్రారంభం

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని భూంపల్లి స్టేజీ వద్ద ఉన్న అంబరీశ్వర ఆలయ నిర్మాణంలో భాగంగా ప్రాకార మండప నిర్మాణ పనులను మాజీ జెడ్పీటీసీ పడిగెల రాజేశ్వర్ రావు ప్రారంభించారు. ఎంపీ బీబీ పాటిల్ తన సొంత డబ్బులు ఇవ్వడంతో నిర్మాణ పనులు చేపడుతున్నామన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ రాజిరెడ్డి పాల్గొన్నారు.

దాసాంజనేయ స్వామి ఆలయం నిర్మాణానికి శంకుస్థాపన

బాన్సువాడ : పట్టణంలోని బీడీ వర్కర్స్ కాలనీలో బుధవారం దాసాంజనేయ స్వామి ఆలయం నిర్మాణానికి కాలనీ వాసులు శంకుస్థాపన చేశారు. సుమారు రూ. కోటి వ్యయంతో దాసాంజనేయ స్వామి ఆలయం నిర్మాణం చేపడుతున్నామన్నారు. కాలనీ వాసులు కోనాపూర్ గంగాధర్, చిన్న విఠల్, చందు, యాదవరావు తదితరులున్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

బీబీపేట: మండల కేంద్రంలోని నగరేశ్వర్ దేవాలయ ప్రాంగణంలో వాసవి కన్యకా పరమేశ్వరి నూతన ఆలయ నిర్మాణానికి బుధవారం భూమిపూజ చేశారు. ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో ఆలయ నిర్మాణం జరుగుతుందని సంఘం సభ్యులు తెలిపారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

‘మాకు న్యాయం చేయండి’

మాచారెడ్డి : మండలంలోని గజ్యానాయక్ తండా చౌరస్తాలోని వీర హన్మాన్ వేంకటేశ్వర ఆలయానికి స్థలాన్ని విరాళ మిచ్చిన గంధం రాజగోపాల్ కొడుకు నర్సింగరావు, కోడలు కల్పన బుధవారం దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియకు మొర పెట్టుకున్నారు. ఆలయ భూముల్లో మాకు సంబంధించిన భూములున్నాయని, ఆలయ షట్టర్లు 20 ఉండగా తమవంతుగా 10షట్టర్లు కేటాయించాలని వారు కమిషనర్‌ను కోరారు. స్పందించిన అసిస్టెంట్ కమిషనర్ తన పైఅధికారులతో చర్చించి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్‌కు విన్నవిస్తున్న స్థలదాత సంబంధీకులు

చిత్ర కవితల పోటీల్లో చుక్కాపూర్ వాసి ప్రతిభ



పద్మావతి

మాచారెడ్డి : తపస్వి మనోహరం అంతర్జాల పత్రిక పబ్లికేషన్స్ నిర్వహించిన చిత్ర కవితల పోటీల్లో మండలంలోని చుక్కాపూర్ గ్రామానికి చెందిన కందాళ పద్మావతి ప్రతిభ కనబర్చి మొదటి స్థానం దక్కించుకున్నారు. 15రోజుల క్రితం నిర్వహించిన ఈ పోటీల ఫలితాలను మంగళవారం వెల్లడించినట్లు ఆమె తెలిపారు.

సంక్షిప్తం

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

బిచ్కుంద(జుక్కల్) : మండలంలోని చిన్న దేవాడ గ్రామంలో బుధవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ జెడ్పీటీసీ కమల్‌కిషోర్, వెంకట్‌రెడ్డి, విఠల్‌రెడ్డి సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యే కృషితో రూ. 5 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు వేస్తున్నామని అన్నారు. నాయకులు నాగ్‌నాథ్, సంతోష్, గంగాధర్, ఖాజా తదితరులున్నారు.

మహమ్మద్ నగర్‌లో..

నిజాంసాగర్(జుక్కల్): మహమ్మద్ నగర్ మండలంలోని గున్కుల్ జీపీలో బుధవారం సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, రమేశ్‌యాదవ్ ప్రారంభించారు. ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు రూ. 5 లక్షల నిధులు మంజూరు చేయగా పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు సాయాగౌడ్, గ్రామ పెద్దలు గంగి ప్రవీణ్‌యాదవ్, కాశిరెడ్డి, పోలీస్ రాజు, దుర్గయ్య తదితరులున్నారు.

వేతనాలు పెంచడంపై హర్షం

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలో విధులను నిర్వర్తిస్తున్న పారిశుధ్య కార్మికులకు వేతనాలను పెంచడంపై మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్‌ను కృతజ్ఞతలు తెలిపారు. రూ. 15,600 నుంచి రూ. 16,600 జీవో నెంబర్ నాలుగు ప్రకారం వేతనాలను పెంచినందుకు పారిశుధ్య కార్మికులతో పాటు సీఐటీయూ నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

బాధితుడికి ఎల్‌వోసీ అందజేత

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని దేమికలాన్ గ్రామానికి చెందిన రాజశేఖర్ అనే యువకుడు గత కొన్నేళ్లుగా తీవ్ర అనారోగ్యంతో ఉండడంతో హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు.ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు బాధితుడి చికిత్సకు రూ.5లక్షల ఎల్‌వోసీ అందజేశారు. ఖర్చులకు నగదు అందజేశారు.ఎంపీటీసీ నర్సవ్వ, నాయకులు క మ్మరిరాజు, మాజీ ఎంపీటీసీ సంజీవరెడ్డి,నర్సయ్య పాల్గొన్నారు.

రక్తదాన శిబిరాన్ని సక్సెస్ చేయాలి

కామారెడ్డి అర్బన్ : తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం గురువారం ఉదయం 9గంటలకు కామారెడ్డి సిరిసిల్లరోడ్డులోని క్లాసిక్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కామారెడ్డి రక్తదాతల సమూహం వ్యవస్థాపకుడు బాలు, అధ్యక్షుడు వేదప్రకాష్‌లు విజ్ఞప్తి చేశారు. రక్తదాతలకు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ సర్టిఫికెట్లు, జ్ఞాపికలను అందజేస్తారని పేర్కొన్నారు.

సీఐ, ఎస్సైలకు ఘన సన్మానం

బాన్సువాడ : బీర్కూర్ పోలీస్టేషన్‌లో బుధవారం బాన్సువాడ రూరల్ సీఐ సత్యనారాయణగౌడ్, ఎస్సై రాజశేఖర్‌లకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయిని శంకర్, కాంత్‌రెడ్డి, యామరాములు, బస్వరాజ్, చందు, కమలాకర్‌రెడ్డి కాశీరం తదితరులు ఉన్నారు.

బిచ్కుంద ఎస్సైగా మోహన్‌రెడ్డి

బిచ్కుంద(జుక్కల్) : బిచ్కుంద పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఎస్సై మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై మురళి బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఎస్సైగా మోహనరెడ్డి బదిలీపై వచ్చి బుధవారం బాధ్యతలు స్వీకరించారు.